# ప్రజాశక్తి

శుక్రవారం మే 3 2024 | 8 పేజీలు | శ్రీకాకుళం

## 7న లోకేష్ రాక

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 7వ తేదీన జిల్లాకు రానున్నారు. శ్రీకాకుళం నగరంలో నిర్వహించే ప్రజాగళం సభలో పాల్గొనేందుకు వస్తున్నారు. ఆ రోజు సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల వరకు నిర్వహించే బహిరంగ సభలో పాల్గొనున్నారు.

శ్రీకాకుళం నగరంలోని ఎపిజివిబి వద్ద క్యూలైన్‌లో నిల్చొన్న లబ్ధిదారులు

# పింఛను పాట్లు

- బ్యాంకుల వద్ద పండుటాకుల పడిగాపులు
- ఇంటింటికీ పింఛన్ల పంపిణీ 95.85 శాతం నమోదు
- 98.37 శాతం మందికి ఖాతాల్లో జమ

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

బ్యాంకుల ద్వారా పింఛన్లు అందించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో లబ్ధిదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. పింఛన్ల పంపిణీ 95 శాతం దాటినా, లబ్ధిదారులకు పాట్లు తప్పలేదు. ముఖ్యంగా వృద్ధులు మండుటెండలో బ్యాంకుల ముందు పడిగాపులు కాశారు. గొడుగులు, మంచినీళ్ల సీసాలు వెంట తెచ్చుకుని క్యూలైన్లో నిల్చొన్నారు. కొద్దిమంది లబ్ధిదారులు చాలాకాలంగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేయకపోవడంతో (మిగతా...2లో)

మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

## హోం ఓటింగ్‌పై ప్రత్యేక దృష్టి

- ముందస్తు ఏర్పాట్లు వేగవంతం చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పనుల్లో ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ముందస్తు ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ సంబంధిత అధికారులను (మిగతా...2లో)

మాట్లాడుతున్న కేంద్ర ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి

## ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు కీలకం

### కేంద్ర ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల (సూక్ష్మ పరిశీలకులు) పాత్ర కీలకమని కేంద్ర ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి అన్నారు. పోలింగ్ తీరును గుర్తించడంలో వారు ఇచ్చే నివేదిక ఎంతో ముఖ్యమన్నారు. నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అధ్యక్షతన మైక్రో అబ్జర్వర్లకు (మిగతా...2లో)

## 126 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - పలాస

ఒడిశా నుంచి కేరళకు తరలిస్తున్న 102 కేజీల గంజాయిని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకొని ఐదుగురిని అరెస్టు చేశారు. ఒడిశా రాష్ట్రం చంద్రగిరి నుంచి ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 24 కిలోల గంజాయిని పలాస పోలీసులు పట్టుకుని ఒకరిని అరెస్టు చేశారు.

**102 కేజీలు పట్టివేత**

పలాస జిఆర్‌పి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రైల్వే జిఆర్‌పి విశాఖ సిఐ కె.వెంకటరావు గురువారం మాట్లాడారు. కేరళకు చెందిన సలీం, ఎమ్‌డి ముస్తఫా, కె.ముస్తఫా, ఫిరోజ్, అబ్బాస్ ఒడిశా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 102 కేజీల (మిగతా...2లో)

గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

## పోలింగ్ కేంద్రాలకు వీల్ చైర్లు

శ్రీకాకుళం : ఈనెల 13న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వృద్ధులు, వికలాంగులు ఓటు వేసేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో గురువారం కలెక్టర్ అధ్యక్షతన నియోజకవర్గాల వారీగా పంపేందుకు చర్యలు చేపట్టారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు 1700 వీల్ చైర్లు, కంటిచూపు తక్కువ ఉన్న వారికి మాగ్నిఫయింగ్ 1700 వచ్చాయని తెలిపారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా వీటిని పంపిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెసి ఎం.నవీన్, డిఆర్ఒ ఎం.గణపతిరావు, వికలాంగ సంక్షేమశాఖ సహాయ సంచాలకులు కవిత తదితరులు పాల్గొన్నారు.

## హోం ఓటింగ్‌పై ప్రత్యేక దృష్టి

ఆదేశించారు. హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, డిఆర్ఒ ఎం.గణపతిరావుతో కలిసి రిటర్నింగ్ అధికారులు, తహశీల్దార్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ ఏర్పాట్లపై తీసుకున్న చర్యలను రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ సహా ప్రతి పనికి సంబంధించి పూర్తి వివరాలతో మ్యాపింగ్ ఉండాలన్నారు. పోస్టల్, ఇవిఎం బ్యాలెట్ పేపర్ల ముద్రణ, బ్యాలెట్ ధ్రువీకరణ, పోటీలో ఉన్న అభ్యర్థులకు సంబంధించిన సమాచారం, ఇవిఎం కమిషన్ కేంద్రాలు, షెడ్యూల్, ఇవిఎం జాబితాల రెండో దశ రాండమైజేషన్, ఓటరు జాబితాలు, పోలింగ్ స్టేషన్ జాబితాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్ వివరాలను తెలిపారు. ఓటరు స్లిప్ పంపిణీ షెడ్యూల్, డమ్మీ బ్యాలెట్ పేపర్‌పై సూచనలు, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం, అభ్యర్థి గుర్తింపు కార్డులు, అభ్యర్థి ఏజెంట్ నియామకం, పోలింగ్ ఏజెంట్ నియామకం, పోలింగ్ రోజు వాహనాల వినియోగంపై ఆంక్షలు ప్రతి అభ్యర్థికి ఓటర్ గైడ్ సరఫరా తదితర అంశాలను వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రిటర్నింగ్ అధికారులు నూరుల్ కమర్, భరత్ నాయక్, సి.హెచ్ రంగయ్య, లక్ష్మణమూర్తి, రామ్మోహన్, సుదర్శన్ దొర, అప్పారావు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

### పింఛను పాట్లు

బ్యాంకు సేవల ఛార్జీలు పెండింగ్‌లో ఉండిపోయాయి. ప్రస్తుతం ప్రభుత్వం ఖాతాల్లో డబ్బులు వేస్తుండడంతో, వాటిలో రూ.500 కస్టమర్ ఛార్జీల కింద బ్యాంకు అధికారులు జమ చేసుకుంటున్నారు.

**జిల్లాలో పింఛన్ల పంపిణీ ఇలా...**

ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో పింఛన్ల పంపిణీని ప్రభుత్వం రెండు పద్ధతుల్లో పంపిణీ చేసింది. వికలాంగులు, నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు ఇంటింటికీ పంపిణీ చేయగా వృద్ధులు, వికలాంగులకు వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసింది. ఇంటింటికీ పంపిణీ రాత్రి ఎనిమిది గంటల వరకు సాగింది. జిల్లాలో 77,929 మంది ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా, గురువారం 74,693 మందికి ఇచ్చారు. పింఛన్ల పంపిణీ 95.85 శాతం వరకు జరిగింది. ఇంకా 3,249 మంది మిగిలారు. వీరిలో 623 మంది చనిపోయినట్లు గుర్తించారు. మిగిలిన 2,613 మంది శుక్రవారం డబ్బులు ఇవ్వనున్నారు. నగదు బదిలీ ద్వారా 2,42,984 మంది లబ్ధిదారులకు డబ్బులు జమ చేయాల్సి ఉండగా 2,39,017 మందికి నగదు జమ చేశారు. ఇంకా 3,967 మందికి డబ్బులు ఇవ్వాల్సి ఉంది. నగదు బదిలీ ద్వారా పింఛన్లు చెల్లించేందుకు రూ.72.90 కోట్లను విడుదల చేయగా అందులో రూ.71.71 కోట్లను చెల్లించారు. ఖాతాల్లో నగదు జమ ద్వారా 98.37 శాతం జరిగింది.

### మైక్రో అబ్జర్వర్లు కీలకం

గురువారం నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తూ ఎక్కడైనా తప్పిదాలు, ఉల్లంఘనలు జరిగితే

మొదటి పేజీ తరువాయి

వెంటనే రిటర్నింగ్ అధికారి, ఎన్నికల పరిశీలకుల దృష్టికి తీసుకురావాలన్నారు. పోలింగ్‌కు గంట ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలని, అభ్యర్థికి ఒక పోలింగ్ ఏజెంట్ మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటూ, ఓటర్లు వరుస క్రమంలో వచ్చేలా చూడాలన్నారు. పోలింగ్ విధానాన్ని పరిశీలించి మైక్రో అబ్జర్వర్లకు ఇచ్చిన ఫార్మాట్‌లోనే నివేదిక సమర్పించాలని చెప్పారు.

ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు తలత్ ఫర్వేజ్ ఇక్బాల్ రొహెల్ల మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో సిబ్బంది ఎన్నికల నియమావళి పాటిస్తున్నారో, లేదో చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎటువంటి ఘర్షణలు, రీ పోలింగ్ పరిస్థితులు తలెత్తకుండా స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ, ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు, వెబ్ కెమెరాలు ఏర్పాటు చేసిన విధానం, మాక్ పోలింగ్ నిర్వహణ, ఇవిఎంల అనుసంధానం తదితర అంశాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఎల్‌డిఎం సూర్యకిరణ్, శ్రీకాకుళం ఆర్ఒ సిహెచ్.రంగయ్య, ఉద్యానశాఖ అధికారి ప్రసాద్, డ్వామా, మెప్మా పీడీలు చిట్టిరాజు, కిరణ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### 126 కేజీల గంజాయి స్వాధీనం

గంజాయిని కొనుగోలు చేశారు. దాన్ని రైల్లో కేరళ తరలించేందుకు పలాస రైల్వేస్టేషన్‌కు వచ్చారు. ఎవరికీ అనుమానం కలగకుండా చూడడానికి ఉన్నత వ్యక్తులుగా కనిపించేందుకు బ్రాండెడ్ దుస్తులు, ఖరీదైన సెల్‌ఫోన్లు వాడుతున్నారు. ఎసి బోగీలో ప్రయాణించేందుకు టిక్కెట్ తీసుకున్నారు. రైలు కోసం వారు ఎదురుచూస్తుండగా, సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రైల్వేస్టేషన్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అప్పుడు వీరి వద్ద ఉన్న కొత్త సూట్‌కేసుల్లో రూ.50 లక్షల విలువ గల 102 కేజీల గంజాయి బయటపడింది. వీరు పలాస రైల్వేస్టేషన్ నుంచి ఇప్పటికే మూడుసార్లు గంజాయి రవాణా చేయగా, తొలిసారిగా పట్టుబడ్డారు. ఈ ముఠాకు సలీం నాయకుడుగా వ్యవహరించగా, మిగిలిన వారికి రవాణా కోసం సహాయం చేసినందుకు గానూ ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున చెల్లిస్తాడు. వీరు ఒడిశాలో కేజీ రూ.ఐదు వేలకు కొనుగోలు చేసి, కేరళలో రూ.20 వేల వరకు విక్రయిస్తుంటారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెంకటరావు తెలిపారు. సమావేశంలో జిఆర్‌పి ఎస్ఐ షరీఫ్, సిబ్బంది కోదండరావు, ఎం.సంతోష్ కుమార్, బి.దేవేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### 24 కిలోల గంజాయి స్వాధీనం

ఒడిశా రాష్ట్రం నుంచి చంద్రగిరి నుంచి ద్విచక్రవాహనంపై తరలిస్తున్న 24 కిలోల గంజాయిని కాశీబుగ్గ ఎస్ఐ పారినాయుడు ఆధ్వర్యాన పోలీసులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. ముంబయికి చెందిన అభిషేక్ గంజాయి కొనుగోలు చేసుకొని చంద్రగిరికి చెందిన రాజు సహకారంతో పలాస రైల్వేస్టేషన్‌కు ఆయన వాహనం పైనే వచ్చారు. పోలీసులను చూసి రాజు పరారీ కాగా, పలాస రైల్వేస్టేషన్ వద్ద అభిషేక్ పోలీసులకు చిక్కాడు. బ్యాగు తనిఖీ చేయగా 24 కిలోల గంజాయి పట్టుబడింది. ఆయన్ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



## FORMAT C-1
## DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **GOUTHU SIREESHA**
Name of political party: **TELUGU DESAM PARTY**
Name of Election: **GENERAL ELECTIONS HOP/APLA – 2024**
Name of Constituency: **02 - PALASA ASSEMBLY CONSTITUENCY**

I, **GOUTHU SIREESHA** : (name of candidate), a candidate for the Above mentioned Election, declare for public information the following details about my criminal antecedents:

| Sl.No | Pending Criminal Cases | | | |
|---|---|---|---|---|
| (a) | FIR No. with name and address of Police Station concerned | Cr.No 294/2022 Kasibugga Police station | Cr.No 139/2021 Vajrapukothur police station | Cr.No 04/2022 CID CCPS, CID Head Quarters, Mangalagiri |
| (b) | Case No. with Name of the Court | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| (c) | Section(s) of Concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section...of IPC, etc.). | Under Sections 447,352,506 read with 34 IPC | Under Sections 323,34,341,506 -IPC | 464,465,466,469,471,474,500,505(1) IPC , 66 © IT Act-2000 and sec 7 of the state emblem of India (Prohibition of improper use) Act -2005, Sec-3 of Emblems and Names( Prevention of Imprper Use ) Act-1950 |
| (d) | Brief description of offence | Allegation of Visiting a place unauthorizedly in Nemalikonda palasa afrea in kasibugga Muncipality ...under nvestigation | Agitation on titli compensa-tion.., violation of law and order Pending Trial | Face Book Forward and misuse of AP Govt Emblem |
| (e) | Whether charges have been framed (mention YES or NO) | NO | NO | NOT APPLICABLE |
| (f) | If answer against (e) above is YES, then give the date on which charges were framed | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| (g) | Whether any Appeal/ Application for revi-sion has been filed against the proceed-ings (Mention YES or NO) | NO | NO | NO |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**GOUTHU SIREESHA**
TELUGU DESAM PARTY CONTESTING CANDIDATE,
NO.02, PALASA ASSEMBLY CONSTITUENCY

# దళితవాడలు ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు

ప్రజాశక్తి- రణస్థలం

వైసిపి అధికారంలోకి వస్తే దళితవాడలు ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు కానున్నాయని ఎచ్చెర్ల నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. 2024 మేనిఫెస్టోలో జగన్మోహన్ రెడ్డి 500 జనాభా దాటిన దళిత వాడలను పంచాయతీలు చేస్తారని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేసారు. రానున్న ఎన్నికల్లో దళితులంతా వైసిపికి అండగా నిలిస్తే వారికి మంచి రోజులు వస్తాయన్నారు. రణస్థలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ దళితులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని దళిత సామాజిక తరగతికి చెందిన వారందరితోను తమకు సత్సంబంధాలు ఉన్నాయన్నారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి

మాట్లాడుతున్న కిరణ్ కుమార్

దళితుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు. 2024 మేనిఫెస్టోలో దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలు చేస్తామని ప్రకటించారంటే అధికారంలోకి వచ్చిన తర్వాత ఖచ్చితంగా చేస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి తనను, విజయనగరం పార్లమెంట్ నుంచి బెల్లాన చంద్రశేఖర్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గ పరిశీలకులు అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపముఖ్యమంత్రి పదవితో పాటు దళిత మహిళకి హోం మంత్రి పదవి కట్టబెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. దళిత సామాజిక తరగతికి చెందిన గొల్ల బాబురావును రాజ్యసభకి పంపించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. జెడ్‌పిటిసి టొంపల సీతారాం మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి నైజం ఏంటో అందరికి తెలుసని, అటువంటి వ్యక్తికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గానికి చెందిన దళిత నాయకులతో పాటు స్థానిక వైసిపి నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, జి.సిగడాం మండలాలకు చెందిన దళిత నాయకులు పాల్గొన్నారు.

విచారణ చేస్తున్న డిఎస్‌పి విజయ్‌కుమార్

## దాడి ఘటనపై డిఎస్‌పి విచారణ

**పొందూరు:** మండలంలోని రాపాక కూడలి సమీపంలో మద్యం దుకాణం వద్ద గతనెల 15న ఎరుకుల కాలనీకి చెందిన యువకుడు గేదెల రాముపై జరిగిన కత్తి దాడి ఘటనపై గురువారం ఎస్‌సి, ఎస్‌టి సెల్ విభాగం డిఎస్‌పి బి.విజయ్‌కుమార్ విచారణ జరిపారు. మద్యం దుకాణం ముందు కల్వర్టుపై రాము సోదరుడు రమణ కూర్చొన్నాడు. పట్టణానికి చెందిన సిరిపురపు ఈశ్వరరావు, వాసు, చక్రిలు అక్కడికి వచ్చి డబ్బులు ఇవ్వాలని అడగ్గా రమణ లేవని చెప్పడంతో కొట్టారు. దీంతో రమణ కేకలు వేయగా సమీపంలో ఉన్న సోదరుడు రాము, కుటుంబ సభ్యులు పరిగెత్తుకు వచ్చి వారిని అడ్డుకోబోయారు. ఇంతలో అడ్డుకోబోయిన రామును కత్తితో పొడవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీనిపై ఎస్‌ఐ రవికుమార్ కేసునమోదు చేయగా, జరిగిన సంఘటనపై స్థానికులను డిఎస్‌పి విచారణ జరిపి వివరాలను నమోదు చేశారు.

## అక్రమ మద్యం పట్టివేత

**పొందూరు:** మండలంలో పలు గ్రామాల్లో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్‌ఐ ఇ.రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన తనిఖీల్లో 32 అక్రమ మద్యం సీసాలను పట్టుకున్నారు. మండలంలోని కింతలి పంచాయతీ కాజీపేటలో పల్ల అసిరినాయుడు వద్ద 12 మద్యం సీసాలు, కోటిపల్లికి చెందిన తట్ట లక్ష్మి వద్ద 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.


**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM I.P. 9/2024**

Between:- **Talasu Avinash** …Petitioner

And :- **Pedugu Arun Kumar and Others** …Respondents

To,

**1). Pedugu Arun Kumar,** S/o Papa Rao, Aged 39 years, R/o TKR Function Hall Back Side, Kasubugga Town, Srikakulam District-532222, Cell 9959734734.

**2). Jami Santosh,** S/o Nagaswara Rao Aged 39 years, r/o Bhaskarar Ama Cinema Hall Road , Kasubugga Town Srikakulam District- 532222, Cell 9885944436

**3). Talasu Prabakra Rao,** S/O Sambha Murthy, Aged 55 Years, R/o Sivaji Nagar, Town Srikakulam- Palasa Town Srikakulam District- 532221Cell : 9490068599

**4). Talasu Venkat Ramana** S/O Sambha Murthy, Aged 55 Years, R/O Ganapathi Lodge Road , Kasubugga Town Srikakulam District- 532222, Cell 9440548925

**5). Person In Charge,** Arnodaya Steel Profiles Rep By Kali Peddathadivada, Vijayanagaram Cell : 9848145099.

**6). Sindiri Madhusudana Rao** S/O Don%µ%t Know, Aged 63 Years, R/O Surya Apartment Near Mdo Office Road Kasibugga Town Srikakulam District- Cell 9440315644

**7). Voona Prabakar Rao,** S/O Sambha Murthy, Aged 55 Years, R/O Om Shanthi Building, Kadsibugga Town Srikakulam District- 532222 Cell 9440827103

**8). Jami Nagaswara Rao,** S/O Kamaswararao, Aged 60 Years, R/O KT Road Opp Jasmin Cloths Show Kasibugga Town, Srikakulam District- 532222, Cell 9440437142

**9). Sana Sai,** S/O Chandra Shaker, Aged 40 Years, R/O Bhavathi Hall Road, Kasibugga Town, Srikakulam District- 532222, Cell 9297001226

**10). Kunchada Vikranth,** S/O Satyanarayana, Aged 39 Years, R/O High School Road, Palasa Town, Srikakulam District, Cell 9440827083

**11). Kunchada Mohana Rao,** S/O Bala Raju, Aged 45 Years, R/O Tripathi Quarters, Kasibugga Town, Srikakulam District- 532222, Cell 9461446185

**12). Kunchada Sai,** S/O Bala Raju, Aged 45 Years, R/O Tripathi Quarters, Kasibugga Town Srikakulam District- 532222, Cell 8500001399

**13). Kilamsetti Venkata Ramana** S/O Kamaswa Rao, Aged 56 Years, R/O Tripathi Quarters, Kasibugga Town , Srikakulam District- 532222,Cell 9441569244

**14). Paila Shankara Rao,** S/O Pedhadodu , Aged 55 Years, R/O Bharmana Tarla Village, Kotha Veedi , Street Kasibugga Town Cell 9640724957

**15). Moningi Ravi Kanth,** S/O Rama Rao, Aged 55 Years, R/O Bhagavathi Hall Road Kasibugga Town, Srikakulam District- 532222 Cell : 9032850733

**16). Vishya Raju Nagabhushan,** S/O Late Dharma Raju, Aged 70 Years, R/O Bhavathi Hall Road, Tripathi Quarters, Kasibugga Town Srikakulam District- 532222, Cell 9440151441

**17). Narayana Setti Delip,** S/O Bhaskar Rao, Aged 33 Years, R/O Tilak Nagar , Kasibugga Town, Srikakulam District- 532222, Cell 8179385758

**18). Patnana Srinu,** S/O Late Kanakayya, Aged 48 Years, R/O SK Chapals Shop, Bhagavathi Cinema Hall Road, , Kasibugga Town Srikakulam District- 532222,Cell

**19). Kothakota Janardana Rao,** S/O Krishna Murthy, Aged 70 Years, R/O MG Press Line Road ,Kasibugga Town Srikakulam District-. 532222,Cell 7013335126

**20). Sasanpuri Venkta Rao,** S/O Don%µ%t Know , Aged 50 Years, R/O Gopili Main Road Palasa Town Srikakulam District, Cell 9704991306

**21). Vona Prabhakar Rao,** S/O Sambha Murthy, Aged 55 Years, R/O Near By Om Sahnthi Building Road, Kasi Bugga Town Srikakulam District, Cell 9440827103

**22). Kunchada Srinu,** S/O Suryanarana, Aged 33 Years, R/O Bhavathi Cinema Hall Road, C/O Manikanta Plastics, Palasa Town Srikakulam District, Cell 9182871300

**23). Viswanadham,** S/O Don%µ%t Know, Aged 50 Years Carpenter, R/O ITI Collage Road Kasibugga , Town Srikakulam District,Cell 7382244336

**24). Paidi Setti Srinu,** S/o appanna Aged 48 Years, R/O ZPH school road , Kasibugga Town Srikakulam District- 532222

**25). RaviTeja,** S/O Trinadharao , Aged 44 Years, R/O H.No, 128/6, Kumar Appaerment, Peddapadu Vullage & Mandal,Srikakulam District

**26). K.Kumar Gupta,** S/O Ravi Gupta , Aged 51 Years, R/O H.No, C 1/17, PSNM School Srikakulam Town & District

**27). G.Ramu,** S/o Sri Ramunidu , Aged 45 Years, R/O H.No, 14/4.Raitu Bazar, Srikakulam Town & District

**28). Gami jani,** S/o Sriram , Aged 33 Years, R/O H.No, 54/1, Near Railway Station, Amadalavalasa Tow, Srikakulam District

**29). P.Jagadeesh S/oKumar Swamy ,** Aged 38 Years, R/O H.No, 32/5,Madera Veedhi, Amadalavalasa Tow, Srikakulam District

**30) Voona Chaitanya,** S/O Voona Ramarao, Aged 45 Years, residing Door No 12-3-2, Gandhi Nagar,Andhra Bank Street, Kasibugaa-532221. Cell No 8074242778

**31). Raju S/o Not Known,** Aged 45 Years, working as Manager, Bajaj Finance, G.T.Road, Srikakulam Town & District.

**32). Vaddi Venkatesh,** S/o Kondala Rao, Aged 45 Years, residing 12-3-63/A, Near Oxygen Hospital Gandhi Nagar Kasibugga 532222 Cell No 9000640640

**33). Gopalasetti Anil Kumar,** S/o Baburao, Aged 45 Years, residing D.no:12-1-105/B Tripathi Quarters Street, Nityanand Nagar Kasibugga Pin:532222, Cell 9963943957

**34). Joga Chandu,** S/o Not Known, Aged 45 Years, working as collection Agent, Bajaj Finance, G.T.Road, Srikakulam Town & District

పై పిటిషనర్ పై కోర్ట్ వారిని తనని దివాలాదారు ప్రకటించమని కోరుచూ పై కోర్ట్ లో పై నెంబరు I.P.9/2024 పిటిషన్ దాఖలు చేసుకుని ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియచేయినది ఏమనగా **తే. 07-05-2024 దిన ఉదయం గం.10-30 ని**॥ లకు మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారాగాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గలఅక్షేపణలు తెలియజేసుకొనగలరు, లేని యెడల సదరు I.P.9/2024 నెంబరు పిటిషన్ ను మీ పరోక్షమునందు పై కోర్టు వారు తీర్మానించగలరని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

**SRI N.VENKATESH**
**SRI U. NAGAMANIKUMAR**
**SRI. SAHINI ADITYA KIRAN**
**ADVOCATES, SRIKAKULAM,**
**CELL:8074497524, 9440372477, 8520910888.**



**IN THE HONOURABLE COURT OF THE M-A-C-T-CUM-IVTH ADDITIONAL DISTRICT JUDGECUM SPECIAL JUDGE FOR S.C. & S.T)POA) JUDGE AT SRIKAKULAM. M.V.O.P 179/2022.**

Between:

**Esarla Sriranga** ...Petitioner.

And:

**1). Koyyana Durgarao and 2 others.** ...Respondents.

To,

**R-2: Palla Laxmi,** W/o Yerakayya, Golla Veedhi, Talada Krishnamvalasa Village, Santhakaviti Mandalam, Srikakulam District.

**NOTICE**

Please take this notice in the above matter that the above matter is posted to 27-06-2024 for your appearance. You are here by directed to appear before the above court **at 10-30 A.M. on 27-06-2024** in person or thorough advocate with out fail. Otherwise the matter will be decided in your absence.

**// By court order //**

**CHIGURUPALLI RAMA MOHAN**
**ADVOCATE, SRIKAKULAM,**
**CELL: 9440116221, 8341023288.**



**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM IP.9/2017**

Between: **Patnana Satyanarayana** ...Petitioner

And: **Jami Venkata Rao & 30 others** ...Respondents

To,

**R-22: Pyla Venkata Rao,** S/o late Makayya, Hindu, aged 35 years, Employee, residing at Door No. 4-70, Magadapadu Village Koduru Post, Polaki Mandalam in Srikakulam district.

పై నంబరు పిటిషనులో పిటిషనర్ తనను **Insolvent person** గా **Declare** చేయించు మని కోరుచు పైకోర్టులో **I.P.9/2017** నంబరుగా పిటిషన్ పై దాఖలు చేయగా, సదరు పిటిషన్‌లో పై **respondent-22** కు నోటీసు నిమిత్తం పై కోర్టు **తే 08-05-2024 దీ కి వాయిదా అయి వున్నది.** కావున ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలు ఉన్నయెడల **తే 08-05-2024 దీని పగలు 10-30 గంటలకు** పై కోర్టులో హాజరై వారికి గల ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల పిటిషనర్ తరుపున శ్రీ కోర్టు వారు ఆర్డరు జారీ చేయుదురని యీ బహిరంగ ప్రకటన మూలంగా జన యావన్మందికి తెలియ జేయడమైనది.

**// బై కోర్టు ఆర్డర్ //**

**కురుమోజు శంకరరావు**
**న్యాయవాది,**
**శ్రీకాకుళం, ఫోన్:9491567435.**


## ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

వంజంగిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.దివాకర్ వాయునందన్ యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కనుగులవలస, వంజంగి గ్రామాల్లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఎటువంటి వివాదాలకు పోవద్దని గ్రామస్తులకు సూచించారు. ముఖ్యంగా యువత రాజకీయ పార్టీలకు వత్తాసు పలుకుతూ తగాదాలకు దిగి వివాదాలను కొని తెచ్చుకోవద్దని తెలిపారు. పోలీసు కేసుల్లో ఇరుక్కొని తమ ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఎస్‌ఐ వెంకటేష్, గ్రామస్తులు, కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- రణస్థలం

మత్సకారులకు ఆదుకున్నది సిఎం జగనేనని విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. మండ లంలోని కోటపాలెం, పెద్దశేరిలో ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి మత్స్యకార ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు.సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన విజయనగరం ఎంపీ బెల్లాన చెంద్రశేఖర్, ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ కరోనా ఆపద సమయంలో ఇతర ప్రాంతాల్లో చిక్కుకుని ఉన్న మత్స్యకారులను ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి క్షేమంగా ఇంటికి చేర్చిన ఘనత సిఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. పాకిస్థాన్‌లో చిక్కుకున్న మత్స్యకారులను త్వరితగతిన విడిపించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుని వారి ఇళ్లకు క్షేమంగా చేర్చారన్నారు. వేట విరామ భృతి నాలుగు వేలు నుంచి రూ.పది వేలకు పెంచిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మత్స్యకారులు వలసల నివారణకు రూ.360 కోట్లతో బుడగట్లపాలెం జెట్టీ ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మత్స్యకారులకు పెద్దపీట వేశారన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్ కుమార్

## గెలిపిస్తే రూపురేఖలు మారుస్తా

కొత్తూరు : ప్రచారం చేస్తున్న వెంకటరమణ

**ప్రజాశక్తి- పాతపట్నం**

కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నియోజకవర్గ రూపురేఖలను మారుస్తారని ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పురోతు వెంకటరమణ హామీనిచ్చారు. మండలంలోని కొత్తూరు, బడ్డుమర్రి, తెంబూరు, పెద్దలక్ష్మీపురం, లబర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, వచ్చే ఎన్నికల మేనిఫెస్టో వివరించారు. కేంద్రంలో కాంగ్రెస్ వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని అన్నారు. హస్తం గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీ అభ్యర్థి పేడాడ పరమేశ్వరరావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మజ్జి భుజంగరావు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూరు :** మండలంలోని మండలంలోని మాదనపురం, ఆర్.కె.పురం, గురండి, మెట్టూరు, ఆకులతంపర, ఉప్పారపేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకటరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్‌ను ఆదరించాలి

ప్రచారం చేస్తున్న చక్రవర్తిరెడ్డి

**ఇచ్ఛాపురం :** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి మాసుపత్రి చక్రవర్తిరెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని తేలుకుంచి, కొలిగాం, బొడ్డకాలి, మశాఖపురం, బర్లంగి, తోటూరు పంచాయతీల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి, ఇచ్చిన హామీలు అమలపై వివరించారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యమవుతుందని తెలిపారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ చేస్తుందని తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

## రెడ్డి శాంతి విస్తృత ప్రచారం

**ప్రజాశక్తి- మెళియాపుట్టి**

గ్రామాల్లో ప్రజలు సంతోషంగా ఉండాలంటే మళ్లీ సిఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మెళియాపుట్టి నుంచి చాపర, పట్టుపురం, జాడుపల్లి, బానాపురం, పరశురాంపురం, చీపురుపల్లి, కరజాడ, గోకర్ణాపురం, గొప్పిలి వరకు గురువారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని వైసిపి నాయకులు ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టారు. బాణాపురం సర్పంచ్ పెద్దింటి చంద్రరావు ఆధ్వర్యాన భారీ గజమాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పాలన మనమే చేసుకునేలా మనకు ఒక అవకాశం కల్పించిన నాయకుడు జగన్ అని అన్నారు. మళ్లీ జగన్‌నే రావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి తనను, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపిపి రాణా ఈశ్వరమ్మ, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయకుమార్, వైసిసి మండల కన్వీనర్ పల్లి యోగి, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు, పాడి అప్పారావు, సవర సుభాష్, బోసి రామారావు, బమ్మిడి ఖగేశ్వరరావు, కన్నబాబు, తెంబూరు ప్రసాదరావు, గణేష్ ప్రధాన్ పాల్గొన్నారు.

## సర్పంచ్ నుంచి ఎంపీ వరకు

### రెండుసార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపీగా అప్పయ్యదొర

**ప్రజాశక్తి- పలాస**

సర్పంచ్ నుంచి ఏకంగా లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై అనంతరం రెండుసార్లు ఎమ్మెల్యేగా హనుమంతు అప్పయ్యదొర పని చేశారు. వజ్రపుకొత్తూరు మండలం బెండి పంచాయతీ సర్పంచ్ అప్పయ్య దొర 1961 నుంచి 1981 వరకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటికీ ఆ పంచాయతీ దొర వంశీయుల చేతిలోనే ఉంది. న్యాయవాది వృత్తిలో ఉన్న అప్పయ్యదొర ఎన్‌టి రామారావు టిడిపి ఏర్పాటు చేసిన తర్వాత అందులో చేరారు. 1984 నుంచి 1989 వరకు ఎంపీగా పనిచేశారు. అప్పటి వరకు శ్రీకాకుళం లోక్‌సభ స్థానం నుంచి వరుసగా ఎన్నికవుతూ వస్తున్న బొడ్డేపల్లి రాజగోపాలరావుకు అప్పయ్య దొర చెక్ పెట్టారు. ఆ పార్లమెంటు ఎన్నికల్లో రాజగోపాల్‌పై లక్షా 20 వేలు ఓట్లు మెజారిటీతో అప్పయ్యదొర గెలిపించారు. అనంతరం 1994లో కీర్తిశేషులు నందమూరి తారక రామారావు టెక్కలి నియోజకవర్గం నుంచి అప్పటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్జ బాబూరావుపై పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో 47 వేలు మెజారిటీతో రామారావు గెలుపొందారు. రామారావు టెక్కలితో పాటు వేరేచోట పోటీ చేసి గెలుపొందారు. ఎన్నికలు అనంతరం టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే పదవికి ఎన్‌టిఆర్ రాజీనామా చేశారు. దీంతో ఆ స్థానంలో హనుమంతు అప్పయ్యదొర టిడిపి నుంచి పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పి.విశ్వేశ్వరరావుపై 28 వేలు మెజారిటీతో విజయం సాధించారు. 1994 నుంచి 1999 వరకు టెక్కలి ఎమ్మెల్యేగా కొనసాగారు. ఎన్‌టిఆర్ మరణాంతరం లక్ష్మీపార్వతి ఏర్పాటు చేసిన పార్టీలో చేరి సింహం గుర్తుపై ఎంపీగా పోటీ చేశారు. ఈ పోటీలో కీర్తిశేషులు కింజరాపు ఎర్రన్నాయుడుపై ఓడిపోయారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి ధర్మాన ప్రసాదరావు, టిడిపి నుంచి ఎర్రన్నాయుడు, ఎన్‌టిఆర్ లక్ష్మీపార్వతీ పార్టీ నుంచి అప్పయ్యదొర పోటీ చేశారు. ఆ పోటీలో అప్పయ్యదొర రెండో స్థానంలో నిలిచారు. తర్వాత రాజకీయ సమీకరణల నేపథ్యంలో 2004లో కాంగ్రెస్ పార్టీ నుంచి టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఈ పోటీలో టిడిపి అభ్యర్థి ఎల్.ఎల్.నాయుడుపై 18,600 ఓట్లు మెజారిటీతో అప్పయ్యదొర గెలుపొందారు. ఆయన సమితి అధ్యక్షుడిగా, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్‌గా, సబార్డినేట్ లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ గా కూడా పదవులు అలంకరించారు. గ్రామం బెండిలో జన్మించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి ఎంపీ, ఎమ్మెల్యే పదవులు అలంకరించారు. పార్లమెంట్‌లో ముస్లిం లా బిల్లుపై 45 నిమిషాలు సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఆఫ్‌షోర్ రిజర్వాయరు రూపకర్తగా గుర్తింపు పొందారు. దీంతో పాటు కాశీబుగ్గ, బెండి రైల్వే ఫ్లైఓవర్ ఆయన హయాంలోనే మంజూరయ్యాయి. ఈ ఫ్లైఓవర్ పూర్తవగా, కాశీబుగ్గ ఫ్లైఓవర్ ఇంకా నిర్మాణంలోనే ఉంది. 2014లో అనారోగ్యంతో అప్పయ్యదొర మృతి చెందారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై పార్టీల దృష్టి

**ప్రజాశక్తి- టెక్కలి**

ఎన్నికల్లో విధులకు వెళ్తున్న ఉద్యోగులకు అందించే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై కాంగ్రెస్, టిడిపి, వైసిపి పార్టీలకు చెందిన అభ్యర్థులు దృష్టిసారించారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ముందురోజు ఎన్నికల విధులకు చేరుకునే ఉద్యోగులకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్‌లో పాల్గొనేందుకు నియోజకవర్గ కేంద్రంలో మూడు రోజుల పాటు ఉద్యోగులకు సమయం కేటాయించారు. ఈ నెల 4వ తేదీ నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు వేసే పోస్టల్ బ్యాలెట్‌పై ప్రధాన పార్టీలు దృష్టిసారించాయి. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు ఉత్సాహంతో ఓటర్లలో ఊపునిచ్చిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్... ఈ సారి ఎంతటి ప్రభావం చూపిస్తుందోనన్న ఉత్కంఠ వాతావరణం మధ్య ప్రధానమైన పార్టీలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఉద్యోగులకు రక్షణ ఉందని, వారి హక్కులు కాపాడుకుంటూ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేసే పార్టీ కాంగ్రెస్ అని, ఉద్యోగుల చిరకాల వాంఛ అయిన సిపిఎస్ రద్దు అనేది ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్న నినాదంతో అభ్యర్థులు పోస్టల్ బ్యాలెట్ విధానంపై దృష్టిపెట్టారు. ఇదిలా ఉండగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలపరుస్తూ... సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఇండియా ఫోరంలో ఉన్నారు. దీంతో పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపే ఆవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు భావిస్తున్నారు. ఉద్యోగులకు వ్యతిరేకంగా వ్యవహరించిన అధికార పార్టీకి చెందిన నాయకులు మాత్రం ఓటు అడిగేందుకు వెనకడుగువేస్తున్నట్లు సమాచారం. ఉద్యోగుల సంక్షేమానికి ఆలోచించే ప్రభుత్వం టిడిపియేనని ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉద్యోగుల పిఆర్‌సి, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ఇచ్చిన హామీని ప్రచార అస్త్రంగా భావించి ఉద్యోగులను పోస్టల్ ఓటు అడగడం గమనార్హం. ఇందులో భాగంగా ఉద్యోగులకు చెందిన ఫోన్లకు అభ్యర్థులకు చెందిన నాయకులు ఓటు అడగడం విశేషం. ఏదేమైనా ప్రతి నియోజకవర్గంలోనూ మూడు రోజుల పాటు కేటాయించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై సర్వత్రా ఆసక్తి కనిపించడం గమనార్హం.

మాట్లాడుతున్న గౌతు శిరీష

## లొత్తూరు రిజర్వాయరు పూర్తికి కృషి

**ప్రజాశక్తి- పలాస**

వైసిపి ప్రభుత్వంలో లొత్తూరు రిజర్వాయరుకు ఎటువంటి పనులు చేపట్టకపోవడంతో పంట భూములకు సాగునీరు అందలేని పరిస్థితి ఏర్పడిందని, తాము అధికారంలోకి వస్తే రిజర్వాయరును ఆధునికీకరణ పనులు చేపట్టి ప్రతి సెంటుకూ సాగునీరు అందిస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష హామీనిచ్చారు. మండలంలోని కాంట్రాగడ, అల్లుకోల, లొద్దభద్ర, మహాదేవుపురం, సవరగోవిందపురం, తర్లకోట గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంట్రాగడకు తారు రోడ్డు మంజూరు చేసింది తన తండ్రి మాజీ మంత్రి గౌతు శివాజీ హయాంలోనేనని అన్నారు. వరహాలగెడ్డకు ఆధునికీకరణ పనులు చేపడతామన్నారు. మహాదేవుపురం కూడలి నుంచి కొటారింగ్, తాళభద్ర వరకు వైసిపి ప్రభుత్వం అసంపూర్తిగా విడిచి పెట్టిన రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ఆయా ప్రాంతాలకు కానుకగా ఇస్తామని హామీఇచ్చారు. మంత్రి సీదిరి అప్పలరాజు ఆయా ప్రాంతాలకు ఏమి అభివృద్ధి చేశారో చెప్పగలరా? అంటూ ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా రామ్మోహన్ నాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, దువ్వాడ సంతోష్ కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు, కద్దాలా నాగేశ్వర రావు, కృష్ణారావు, మోహనరావు, గంగారాం, వంకల కూర్మారావు, పోలాకి పాపారావు, సవర సోమేష్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు అడిగితే అర్హత టిడిపికి లేదు

### మంత్రి అప్పలరాజు

మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

**ప్రజాశక్తి- పలాస**

ఓట్లు అడిగే అర్హత టిడిపికి లేదని, వైసిపి ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని, ఈ విషయంపై ఓట్లు కోసం వచ్చే టిడిపి నాయకులను నిలదీయాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 3,15,13,21వ వార్డుల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెంటిభద్ర వంటి గిరిజన గ్రామానికి దశాబ్దకాలం నుంచి తాగునీరు, రవాదారులు సమస్య ఉండేదని, వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ సమస్యకు పరిష్కారం చూపామని తెలిపారు. ఇంటింటికీ కుళాయి ద్వారా నీరు అందిస్తున్నామని అన్నారు. అన్ని సౌకర్యాలతో 200 పడకల ఆస్పత్రి, కెటి రోడ్డు విస్తరణ పనులు చేపట్టామన్నారు. శిరీషకు ఓటు వేసి అల్లుడు ట్యాక్స్‌కు ఆహ్వానించి, అరాచకవాదులకు చోటు కల్పిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో గుర్తించాలన్నారు. మరోమారు తనకు ఎమ్మెల్యేగా, ఎంపీగా పేడాడ తిలక్‌కు ఓటు వేసి గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రచారంలో వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర బుజ్జి, హనుమంతు వెంకటరావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ సిర్ల రవిచంద్ర, కౌన్సిలర్లు సవర సోమేశ్వరరావు, బళ్ల రేవతి, శ్రీను, పి.ప్రసాద్, పి.అజయ్, బోర చంద్రకళ, దుర్గా ప్రసాద్ పండా, శిష్టు గోపి, డబ్బీరుభవాని పాల్గొన్నారు.

**వైసిపిలో పలువురు చేరిక**

మందస మండలం అంబుగాం బొడూరు, లోతువాడ గ్రామానికి చెందిన 35 కుటుంబాలు టిడిపి పార్టీని వీడి వైసిపి పార్టీలో చేరారు. ఎంటిభద్ర ప్రచారం సందర్భంగా 35 కుటుంబాలకు చెందిన సభ్యులు అంబుగాం సర్పంచ్ సవరయ్య, బొడ్డు లోకనాథం ఆధ్వర్యాన పార్టీలో చేరారు వారికి అప్పలరాజు వైసిపి కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. చేరిన వారిలో బొడ్డు తారకేసు, చెలియా రాజు, గుజ్జు జగదీష్, బొడ్డు ప్రసాద్, లండ గణేష్, భాస్కరరావు ఉన్నారు.

## 'కింజరాపు' పాలనకు ముగింపు పలకాలి

ప్రచారం చేస్తున్న శ్రీనివాస్, తిలక్

**ప్రజాశక్తి- కోటబొమ్మాళి**

వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి కింజరాపు పాలనకు ముగింపు పలకండని టెక్కలి నియోజకవర్గ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, వైసిపి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ కోరారు. మండలంలోని హరిశ్చంద్రపురం, చిట్టేవలస, నిమ్మాడ, పెద్దబమ్మిడి, చిన్నబమ్మిడి, ఎత్తురాళ్లపాడు, తిలారు పంచాయతీల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే మా విజయానికి శ్రీరామరక్షగా నిలుస్తాయన్నారు. ప్రజలు మాకూ ఒక సారి అవకాశం ఇస్తే కింజరాపు పాలనకు, మా పాలనకు తేడా ఏమిటో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, జిల్లా మహిళా అధ్యక్షులు చింతాడ మంజు, వైస్ ఎంపిపిలు దుక్క రోజా, బోయిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## గ్రామాల్లో 'సువ్వారి' ముమ్మర ప్రచారం

ప్రచారం చేస్తున్న గాంధీ

**ప్రజాశక్తి- పొందూరు**

పొందూరు మేజర్ పంచాయతీ పరిధిలో స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ గురువారం ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. పంచాయతీ పరిధిలో ఎరుకుల కాలనీ, సాయిబుల కాలనీ, తాపీమేస్త్రీ కాలనీ, రాపాక కూడలిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి పనిలో మామా, అల్లుళ్ల కమీషన్లు తీసుకొని నియోజకవర్గం అభివృద్ధికి తిలోధకాలు ఇచ్చారన్నారు. తనకు ఒక్కఛాన్స్ ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఎన్నికల్లో గ్యాస్‌స్టవ్ గుర్తుపై ఓటువేసి అఖండ విజయాన్ని అందించాలని ఓటర్లను కోరారు. ఇందులో మాజీ ఎంపిపి సువ్వారి దివ్య, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సువ్వారి సువర్ణ, మాజీ ఎంపిటిసిలు పోతురాజు సూర్యారావు, కోరుకొండ సాయి కుమార్, ప్రసాద్, శేఖర్, అప్పన్న మాష్టర్, భాషా, ధర్మారావు పాల్గొన్నారు.

బూర్జ : రోడ్ షో నిర్వహిస్తున్న సీతారాం

## వైసిపితోనే సంక్షేమం సాధ్యం

**ప్రజాశక్తి- ఆమదాలవలస**

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు వైసిపితోనే సాధ్యమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం మండలంలోని కనుగులవలస, వంజంగి, వంజంగిపేట పంచాయతీల్లో రోడ్‌షో నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేసి మరొక్కసారి గెలిపించాలని ఓటర్లను కోరారు. కుల, మతాలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరికి అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్‌పిటిసి బెండి గోవిందరావు, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి సోమరాజు జగన్నాథరావు పాల్గొన్నారు.

**బూర్జ:** మండలంలోని చీడివలస, గంగంపేట తదితర గ్రామాల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం ప్రచారం చేపట్టారు. గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లల్లో అమలు చేసిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. ఈ సందర్భంగా వైసిపి ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర టిట్కో డైరెక్టర్ గోవిందరావు, జెడ్‌పిటిసి బి.రామారావు, ఎంపిపి ప్రతినిధి నాగేశ్వరరావు, గుమ్మిడి రాంబాబు, వైస్ ఎంపిపిలు సూర్యారావు, కృష్ణంనాయుడు, స్థానిక సర్పంచ్‌లు బూరి శ్రీరామ్మూర్తి, సూర ఆనందరావు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైసిపి

రోడ్ షోలో మాట్లాడుతున్న రవికుమార్

**ప్రజాశక్తి- ఆమదాలవలస**

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. గురువారం మండలంలోని పాతూరు, నిమ్మతొర్లాడ, సిరిసింపేట, చేపేనపేట, కొరపాం, జి.కె.వలస, నెల్లిపర్తి, తురకపేట, వెదుళ్లవలస, కొత్తవలస, ఇసకలపేట, దిబ్బలపేట, నారిపేట, తొగరాం గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా శంఖారావం కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ ఒక్కఛాన్స్ అంటూ జగన్మోహన్ రెడ్డి లాస్ట్ ఛాన్స్ అంటూ డమాబుస్ సీతారాం గడచిన ఎన్నికల్లో ప్రజలను ఏమార్చి అధికారంలోకి వచ్చి ఒకరు రాష్ట్రాన్ని, మరొకరు నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే రూ.3వేలు పింఛన్‌ను రూ.4 వేలకు, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు, ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అందిస్తారన్నారు. మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, కూటమి నాయకులు పేడాడ సూరపునాయుడు, మెట్ట సుజాత, తమ్మినేని చంద్రశేఖర్, నూక రాజు, సనపల ఢిల్లేశ్వరరావు, వండాన ఉదయ్ కుమార్, చేపేన సత్తిరాజు, కోరుకొండ రమణ, బత్తుల బుజ్జి, ఎండ అప్పల నాయుడు, తమ్మినేని అమర్నాథ్, అప్పల నాయుడు, గొండు రమణ పాల్గొన్నారు.

## నిర్వాసితులను ఆదుకుంటాం

మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

**ప్రజాశక్తి- కొత్తూరు**

వంశధార నిర్వాసితులను ఆదుకుంటామని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు హామీనిచ్చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్.ఎన్.పేట మండలం నుంచి కొత్తూరు వరకు గురువారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఇస్తున్నామంటూ పేదలను మోసం చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి మాట్లలను నమ్మి మళ్లీ మోసపోవద్దని కోరారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత సిఎం జగన్‌దేని అన్నారు. మద్యపాన నిషేధం చేస్తామని మహిళలకు హామీనిచ్చి మరిచిపోయారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్‌సి, భూ చట్టంపై రద్దుపై చంద్రబాబు సంతకాలు చేస్తారని అన్నారు. పాతపట్నం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు మాట్లాడుతూ తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎ.భైరాగినాయుడు, లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, మాతల గాంధీ, ఎ.అరుణ్‌కుమార్, ఎల్.భగవాన్ దాసునాయుడు, ఎ.మాధవరావు, కమలర్, వై.నాగేశ్వరరావు, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగర్ ప్రజల బాధలు పట్టవా..?

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘంలోని 14వ వార్డు పరిధిలో లక్ష్మీనగర్ వాసుల సమస్యలు పట్టించుకోరా అంటూ ఆ ప్రాంతంలో నివసిస్తున్న స్థానికులు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిని ఆనుకొని రాష్ట్రంలోనే అత్యంత గుర్తింపు పొందిన లక్ష్మీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉన్న ఈ వీధి రహదారిలో గత పది రోజులుగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యపై మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో తాగునీటి పైపులైను పగిలిపోయి రహదా రిపైనే నిత్యం నీరు ప్రవహిస్తున్నప్పటికీ సమస్యను పరిష్క రించకుండా తాత్సారం చేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది రహదారి మధ్యలో గుంతను తవ్వి నేటికీ అది పూడ్చక పోవడంతో ఈ రహదారిలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడు తుందని పలువురు మున్సిపల్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది తవ్విన గుంత పూర్తిస్థాయిలో నీటితో నిండిపోయి కొలను మాదిరిగా కనిపిస్తున్నదని ఇదే రహదారిలో విద్యార్థులు చిన్నపిల్లలు సైకిల్‌పై వస్తున్నప్పుడు పొరపాటున గుంతలో పడి ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గత వారం రోజులుగా రహదారిపై నీరు ప్రవహించడం ద్వారా సిసి రోడ్డు నాచు పట్టి కాలినడకన వెళ్లేవారు పొరపాటున జారిపడే ప్రమాదం ఉందని స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రధాన రహదారిపై కొలను మాదిరిగా మారిన గుంత

ప్రధాన రహదారిపై గుంత నుంచి ప్రవహిస్తున్న నీరు

## అవయవదానంతో చిరంజీవి

### ఐదుగురికి జీవితం అందించిన శ్రీనివాసరావు

ప్రజాశక్తి- పొందూరు

శ్రీనివాసరావు (ఫైల్)

మరణించినా సంపూర్ణ అవయవ దానంతో చిరంజీవిగా నిలిచాడు. తాను మరణించినా ఐదుగురు జీవితాల్లో వెలుగులను నింపారు పొందూరుకు చెందిన వెంకు మహంతి శ్రీనివాసరావు. మండల కేంద్రం గాంధీనగర్‌కు చెందిన శ్రీనివాసరావు (54) విజయనగరం జిల్లాలో ఆరోగ్యశాఖలో ఉద్యోగం చేస్తున్నారు. విజయ నగరంలో ఉంటున్న ఆయన గత నెల అధిక రక్తపోటు కారణంగా కోమాలోకి వెళ్ళాడు. మెదడులో రక్తం గడ్డకట్టడంతో కోమాలోకి వెళ్లిన శ్రీనివాసరావును కుటుంబ సభ్యులు విజయనగరంలోను, తరువాత మెరుగైన చికిత్సకోసం విశాఖపట్టణంలో విమ్స్ ఆస్పత్రికి తరలిం చారు. పరిస్థితి చేయిదాటిపోయినట్టు వైద్యులు నిర్ధారిం చారు. ఇంతటి బాధల్లోనూ శ్రీనివాసరావు భార్య సునీత, కుమారుడు, సోదరుడు ప్రకాశరావు సంపూర్ణ అవయవ దానానికి అంగీకరించడంతో కళ్లు, కిడ్నీలు, కాలేయం, గుండె తదితర అవయవాలను అవసరమున్న ఐదుగురు వ్యక్తుల కోసం వివిధ ఆస్పత్రులకు తరలించారు. దీనికి అధికారులు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశారు. శ్రీనివాసరావు మృతిపట్ల పొందూరు శిష్టకరణ సంఘం సంతాపం వ్యక్తం చేశారు.

### వృద్ధురాలి హత్య కేసులో

## నిందితుల లొంగుబాటు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని అమలపాడులో ఈ నెల 28న డ్రెయినేజీలో తేలిన దున్న దమయంతి అనే వృద్ధురాలి హత్య కేసులో నిందితులు గురువారం విఆర్ కూర్మారావు వద్ద లొంగిపోయారు. విఆర్ఒ నిందితులను, బంగార వస్తువులను పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కాశీబుగ్గ రూరల్ సిఐ పి.ఈశ్వరరావు, ఎస్ఐ.సిహెచ్. రామారావులు వివరాలు వెల్లడించారు. అదే గ్రామానికి చెందిన యానాది జ్యోతి గ్రామంలో చిన్న చిన్న వడ్డీ వ్యాపారులు చేసుకుంటూ జీవనం సాగించేది. జ్యోతి విలాసాలకు అలవాటు పడిన రూ.1.50 లక్షలు అప్పు చేసింది. అప్పు తీర్చాలని ఒత్తిడి పెరిగింది. దీంతో అప్పు ఎలా తీర్చాలన్న ఆలోచనలో ఉన్న జ్యోతి దమయంతి ఒంటిపై ఉన్న నగలపై దృష్టిపడింది. నగలు కాజేస్తే తన అప్పు తీరిపోతుందని అనుకుంది. దీంతో దమయంతితో స్నేహంగా నటించి రోజూ పళ్లు, తినుబండారాలు ఇస్తుండేది. ఈ క్రమంలో గత నెల 24న ఇంటికి పిలిచి దోసెలు చేసి పెట్టింది. దమయంతి దోసెలు తింటుండగా వెనుక నుంచి దుప్పటి కప్పి మెడపై కాలు వేసి తొక్కేసింది. దీంతో దమయంతి ఊపిరాడక మృతి చెందింది. వెంటనే మృతురాలి ఒంటిపై ఉన్న నాలుగు బంగారు గాజులు, రెండు పేకల పుస్తెలతాడు, చెవి దుద్దులు, మూడు ఉంగరాలు, జత ఎత్తు గొలుసులు, ఒక చైను తీసుకొని కాజేసింది. అనంతరం మృతదేహం మంచం కింద ఉంచి దుప్పటి కప్పింది. అదే రోజు తనతో స్నేహంగా ఉంటున్న మేనమామ యానాది నారాయణకు జరిగిన విషయం చెప్పింది. మృతదేహం ఎవరికీ కనిపించకుండా ఏమి చేయాలో ఫోన్‌లో సలహా కోరింది. వీరి మధ్య బంగారం వాటా కూడా కుదుర్చుకున్నారు. అదే రోజు రాత్రి 12 గంటల సమయంలో ఇంటికి సమీపంలో ఉన్న కాలువలో ఇద్దరూ కలిసి మృతదేహాన్ని దుప్పట్లో కప్పి కుక్కేశారు. గత నెల 26న కాలువ నుంచి దుర్వాసన రావడంతో పోలీసుల సహకారంతో మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో తమ పేర్లు బయటపడిపోతాయని భయపడి గురువారం విఆర్ఒ వద్ద లొంగిపోయారు. నిందితులను కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ ఈశ్వరరావు

# వైసిపిలో సమన్వయం కరువు

**ఇచ్ఛాపురం:** ఇచ్ఛాపురం టిడిపి కంచుకోటలో పాగా వేస్తామని ప్రతి సమావేశంలోనూ వైసిపి నాయకులు, అధిష్టానం ఉదరగొట్టి ప్రసంగాలు జోరు పెరిగింది. ఇచ్ఛాపురంలో ఈసారి ఎలాగైనా వైసిపి జెండా నిలబెట్టాలనే ఉద్దేశంతో అధిష్టానం అన్ని సామాజిక తరగతుల వారిని సముచిత స్థానంలో నిలబెట్టింది. వీరందరి సహాయ సహకారాలు ఎన్నికలో పనికి వస్తుందని భావించారు. అదే సామజిక తరగతి నుంచి అనుకున్నస్థాయిలో సహకారం లేనట్టు కనిపిస్తుంది. దీంతో పాటు ముఖ్య నాయకులు వైసిపిలో ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలో మూడు గ్రూప్‌లు ఆధిపత్య పోరు స్పష్టంగా కనిపిస్తుంది. అందరనీ కలుపుకొని ముందుకు సాగడం వైసిపి అభ్యర్థికి తలనొప్పి వ్యవహారంగా మారింది. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, యాదవ సీనియర్ నాయకులు ఉలాల బాలయ్య, పట్టణ మాజీ అధ్యక్షుడు సీనియర్ నేత కాళ్ల దేవరాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతినిధి, విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీ దాస్‌రెడ్డి లాంటి నేతలు దూరంగా ఉన్నారు. వీరంతా మున్సిపల్ మండల స్థాయిలో అంతో ఇంతో ఓట్ బ్యాంకు ఉన్న నాయకులు. వీరు ఎన్నికల బాధ్యతల్లో చురుగ్గా కనిపించడం లేదని వైసిపిలో చర్చ నీయాంశమైంది. కష్టపడి పనిచేసిన నేతలు కంటే... బెదరగొట్టే నేతలకు విలువ పెరుగు తుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. పార్టీలో అన్నీ సక్రమంగా ఉన్నా... గతంలో సీటు గెలవలేకపోయారు. అటువంటిది పార్టీలో ఇంకా అనిశ్చితి వాతావరణం పరిస్థితిలో వైసిపి జెండా పాత గలరా? అనేది సమాధానం దొరకని ప్రశ్న. ఎన్నికల ప్రచారం ప్రక్రియలో కేవలం ఫొటోకు పోజులు తప్ప గ్రౌండ్ లెవెల్‌లో పని జరగడం లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. గతంలో టిడిపి అభ్యర్థిగా 15 రోజుల్లో వచ్చి ఇచ్ఛాపురంలో అనూహ్య విజయం సాధించిన రికార్డు ఉంది. టిడిపికి కేడర్ ఉండడం పార్టీలో ముఖ్య నేతలకు శాంతి ఒపజేయడం అనుకూలంగా మారింది. ఇప్పటి ఎన్నికలు అత్యంత కీలకం. ఇంకా సమయం ఉంది అనుకుంటూ పోతే భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని పరిశీలకులు అంటున్నారు.

## భానుడి భగభగలు

ప్రజాశక్తి- పొందూరు

మండలంలో భానుడు భగభగలతో విపరీతమైన వేడికి ప్రజలు అల్లాడి పోతున్నారు. ఉదయం 8 గంటలకే ఎండ తీవ్రత ప్రారంభకాగా మధ్యాహ్నానికి తీవ్రత ఎక్కువై వడగాల్పులు వీస్తున్నాయి. దీంతో మండలంలో నిత్యం రద్దీగా ఉండే ఏ రహదారి చూసినా, ఏ జంక్షన్ చూసినా నిర్మానుష్యంగా మారుతున్నాయి. వాహనదారులు రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. ఎండ తీవ్రతకు ఇంటినుంచి బయటకు రావడానికి ప్రజలు భయపడి పోతున్నారు. చిన్నారులు, వృద్ధులు ఎండవేడికి తీవ్ర అవస్థలు పడుతున్నారు.

నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు

ప్రచారం చేస్తున్న అచ్చెన్నాయుడు

## అచ్చెన్నాయుడు ప్రచారం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

సంతబొమ్మాళి మండలం రుంకుహనుమంతుపురం పంచాయతీ హనుమంతుపురం, ఎస్.బి.కొత్తూరు, ఉమిలాడలో టిడిపి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు ఎన్నిక్ల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ ఎన్నిక మన భావితరాల బంగారు భవిష్యత్ కోసమని అన్నారు. సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి తనను, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి- నందిగాం

మండలం బడగాం పంచాయతీ బడగాం, సవరబడగాం, మొగిలిపాడు, గనియాపేట, కాసిరాజు కాశీపురం, అగర్లగోకర్లపల్లి గ్రామాల్లో వైసిపి నాయకులు గురువారం ఎన్నిక్ల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, సర్పంచ్ కూన శాంతరావు, పిఎసిఎస్ చైర్మన్ కురమాన బాలకృష్ణారావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు కింతల ధర్మారావు, మాజీ ఎంపిపి ఎర్ర చక్రవర్తి, వైస్ ఎంపిపి రేగల కూర్మారావు, మండల పార్టీ అధ్యక్షులు తమిరె ఫాల్గుణరావు, జెసిఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం తదితరులు పాల్గొన్నారు.

# గోతుల రోడ్లుతో ఇక్కట్లు

గోతిలో చేరిన వర్షపునీరు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలంలోని పాతమేఘవరం నుంచి మేఘవరం, మరువాడ నుంచి బోరుభద్రకు వెళ్లే రహదారి పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. పాత మేఘవరం నుంచి పాలనాయుడుపేట రోడ్డులో పోర్టు వాహనాలు వెళ్లడం వల్ల పూర్తిగా గోతులు ఏర్పడ్డాయి. దీంతో గర్భిణులు, బాలింతలు ఆటోల్లో ప్రయాణం చేయాలంటే బయపడు తున్నారు. ఉమిలాడ, జగన్నాథపురం, పాలతలగాం, సంతబొమ్మాళి ప్రధాన రహదారి పూర్తిగా పాడైంది. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటీవల కొల్లిపాడు వద్ద ద్విచక్ర వాహనదారుడు గోతిలో పడడంతో ఇద్దరు గాయపడ్డాడు. ఈ రహదారులూ నిత్యం రద్దీగా ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్లు, భవనాల అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వర్షం వచ్చింది అంటే గోతుల్లో నీరు చేరడంతో గోయ్యో, రోడ్డో తెలియని పరిస్థితి అని వాహన చోదకులు అంటున్నారు. కొల్లిపాడు వద్ద పెద్దపెద్ద గోతులు ఏర్పడంతో ఆ రహదారి మీదుగా ప్రయాణం చేయాలంటే భయంతో హడలి పోతున్నారు. ఇటీవల వర్షం కురవ డంతో ఆ గోతుల్లో నీరు చేరడంతో మరింత ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పార్టీలో చేరిన వారితో రమణమూర్తి

## టిడిపిలో పలువురు చేరిక

**నరసన్నపేట :** జలుమూరు మండలం అంధవరం, మాకివలస గ్రామాలకు చెందిన కుర్మాన కృష్ణారావు, శేఖర్, దేవుపిల్లి రామకృష్ణ, పల్లి, సోమేష్, తిరుమల, పవన్, లంక మోహన్, పీతా జనార్ధనతో పాటు 20 మంది యువకులు వైసిపి నుంచి టిడిపిలోకి చేశారు. వీరికి స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తి గురువారం కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జలుమూరు జెడ్‌పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, కె.సత్యనారాయణ, దుంగ స్వామిబాబు, రేగాన సత్యనారాయణ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

## ఇళ్లస్థలాలు ఇప్పించాలని వినతి

**నౌపడ:** సంతబొమ్మాళి మండలం హనుమంతు నాయుడుపేట పంచాయతీ చిన్నకేశినాయుడుపేటలో సర్వే నంబరు 299లో ప్రభుత్వ స్థలంలో 24 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇవ్వలేదని మాజీ సర్పంచ్ కోళ్ల భాస్కరరావు అన్నారు. దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులతోకలిసి రెవెన్యూ సిబ్బందికి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టాలు ఇచ్చారు కానీ, లబ్ధిదారులకు ప్లాట్ నంబర్లు కేటాయించలేదని తెలిపారు. దీనిపై అధికారులకు పలుమార్లు లబ్ధిదారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ ప్రతినిధి పాల మహేష్, జెడ్‌పిటిసి పాల వసంతరెడ్డి స్వగ్రామం కావడంతో ఆ స్థలాన్ని అర్హులైన పేదలకు ఇవ్వకుండా తన అనుచరులకు ఇచ్చారని ఆరోపించారు. అయితే మిగిలిన ఖాళీ స్థలంలో ఆలయం నిర్మాణం చేయడానికి ముందుకొచ్చారని పేర్కొన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రచారం చేస్తున్న పరమేశ్వరరావు

## జై భారత్ అభ్యర్థి ప్రచారం

**నందిగాం:** టెక్కలి నియోజకవర్గ జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావు నందిగాం, దిమిలాడ, నర్సిపురం, బాణాపురం, హరిదాసుపురం, కణితివూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. జై భారత్ నేషనల్ పార్టీ స్థాపించిన సిబిసిఐడి మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ నీతి, న్యాయవంతమైన, చట్టపరమైన పరిపాలన అందించడమే లక్ష్యమని అన్నారు.

## ఎన్నికల ప్రచారంలో తండ్రీ కూతురు

**ఇచ్ఛాపురం:** మళ్లీ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ జగనే సిఎం కావాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఆయన కుమార్తె జాగృతి అన్నారు. మండలంలోని తేలుకుంచి పంచాయతీలో గురువారం తండ్రీకుమార్తెలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ గెలుపు కోసం గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఇంటింటికీ వెళ్లి వైసిపి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. తండ్రీకూతురు కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించడం అందరనీ ఆకట్టుకుంది.

ప్రచారం చేస్తున్న సాయిరాజ్, జాగృతి

# నిర్మించిన నెలలకే బీటలు

బీటలు వారిన సిమెంట్ రోడ్డు

**ప్రజాశక్తి- టెక్కలి**

టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలో కోదండరామవీధిలో రెండు నెలల క్రితం నిర్మించిన సిమెంట్ రోడ్డు నిర్మించారు. నిర్మాణ పనుల్లో లోపించిన లోపం వల్ల రోడ్డు నెల రోజులకే బీటలు పడడంతో స్థానికులు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ నిధుల నుంచి కోదండరామవీధిలో వంద మీటర్ల పొడవులో రోడ్డు, కాలువ నిర్మాణం చేపట్టారు. ఇందుకు సంబంధించి రూ.1.40 లక్షలు విధులు వెచ్చించారు. అయితే రోడ్డు నిర్మాణ సమయంలోనే లోపాలు కనిపించడంతో సంబంధిత వీధి ప్రజలు మండల ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మండల ఇంజినీరింగ్ అధికారులు వచ్చి నిర్మాణంలో ఉన్న లోపాలుని సవరించి నాణ్యతాపరంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు.

కానీ, నిర్మించి నెలల గడవక ముందే రోడ్డు బీటలు వారడంపై అసహనం వ్యక్తం చేశారు. నిర్మాణం పనుల్లోనే నాణ్యతా లోపం డొల్లతనం బయటపడడంతో వివిధ అభివృద్ధి పనుల నిర్మాణాలపై పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంక్షేమ దృష్ట్యా పంచాయతీ నిధుల నుంచి చేపట్టిన పనులు నాణ్యతాలోపంతో ప్రభుత తీరుని వీధి ప్రజానీకం ఆక్షేపిస్తున్నారు. ఈ విషయమై సంబంధిత మండల ఇంజినీరింగ్ అధికారి నాయుడుని వివరణ కోరగా, రోడ్డు నిర్మాణంలో నాణ్యతాలోపంపై ఫిర్యాదు వచ్చిందని, వీటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వైసిపి హయాంలో గిరిజనులకు అన్యాయం

**ప్రజాశక్తి- పలాస**

వైసిపి ప్రభుత్వంలో గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని టిడిపి పలాస నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి అన్నారు. మండలంలోని లొత్తూరు, చినపలియా, పెద్దపలియా, చిన్నగంతరు, పెద్దగంతరు తదతర గ్రామాల్లో టిడిపి నాయకులతో గురువారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. బాబు షూరిటి-భవిష్యత్ గ్యారెంటీ, చంద్రబాబు నాయుడు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి హయాంలోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాయని చెప్పారు. రోడ్లు, తాగునీరు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఒక్క గిరిజన గ్రామంలో తారురోడ్లు వేసినట్లు చెప్పగలరా? అంటూ ప్రశ్నించారు. గౌతు శివాజీ హయాంలో లొత్తూరు నుంచి తుసరాడ వరకు తారు రోడ్డు నిర్మించామని

ప్రచారం చేస్తున్న వెంకన్న చౌదరి

అన్నారు. గిరిజన గ్రామాలు అధ్వానంగా ఉన్న వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక గిరిజన గ్రామాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తన బార్య గౌతు శిరీష ఎమ్మెల్యేగా, ఎంపీ అభ్యర్థిగా రామ్మోహన్ నాయుడు పోటీ చేస్తున్నారని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి వారిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, దువ్వాడ సంతోష్‌కుమార్, డల్లి ప్రసాద్, టి.గంగారాం పాల్గొన్నారు.

# కిడ్నీ బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

పవన్ కళ్యాణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న రాజు

**ఇచ్ఛాపురం :** ఉద్దానంలో కిడ్నీ వ్యాధితో అనేక మంది ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు కోరారు. ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ గురువారం ఎన్నిక ప్రచారానికి వచ్చారు. ఈ మేరకు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్దాన ప్రాంతంలో భాగమైన ఇచ్ఛాపురం నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉన్నాయని అన్నారు. ఇక్కడ 80 శాతం మంది ప్రజలు రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి అని వివరించారు. గత 30 ఏళ్లుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. అందుకు బాధిత కుటుంబాలకు రూ.5 లక్షలు ఇన్స్యూరెన్స్ ప్రభుత్వం నుంచి వచ్చేందుకు కృషి కోరారు.

## 'ఐతమ్'కు బ్రైనో విజన్ అవార్డు

**ప్రజాశక్తి- టెక్కలి రూరల్**

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలకు 'బెస్ట్ అకడమిక్, 'భారత్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్' అవార్డుతో పాటు రూ.10వేల పారితోషికాన్ని బ్రైనో విజన్ అనే ప్రతిష్టాత్మకమైన సంస్థ అందజేసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాల విద్యాప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడంలో భాగంగా వారం రోజుల పాటు ఎఐసిటిఇ సహకారంతో ట్రైనో విజన్ సంస్థ అంతర్జాతీయంగా ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులతో వర్క్‌షాపును ఇటీవల నిర్వహించిందన్నారు. ఈ వర్క్‌షాపుకు అత్యధికంగా పేర్లను నమోదు చేసుకున్న ఉత్తమ ఐదు కళాశాలలను ఎంపిక చేశారని అన్నారు. అందులో ఐతమ్ ఒకటని తెలిపారు. ఈ వర్క్‌షాపు

అవార్డు అందుకుంటున్న దశరథ

విజయవంతం చేయడంలో సిఎస్‌ఎం, సిఎస్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆరంగి దశరథ కృషి చేశారని అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ విశాఖపట్నంలో జరిగిన ప్రధానోత్సవంలో ఎఐసిటిఇ ప్రతినిధి డాక్టర్ బి.చంద్రశేఖర్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.వి.జి.డి.ప్రసాదొడ్డి చేతుల మీదుగా ఐతమ్ ఐసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ.దశరథ అందుకున్నారన్నారు. డైరెక్టర్‌తో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, సిఎస్‌ఎం, సిఎల హెచ్‌ఐడి డాక్టర్ ఎం.వి.బి.చంద్రశేఖర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు అభినందించారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న సభ్యులు

## చెస్ అసోసియేషన్ అధ్యక్షునిగా సురేష్

**టెక్కలి :** ఎపి చదరంగం అసోసియేషన్ అధ్యక్షునిగా విశాఖపట్నానికి చెందిన ఆడుసుమిల్లి సురేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సనపల భీమారావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశం విజయవాడలో నిర్వహించామని అన్నారు. ఈ సమావేశంలో 24- 25 ఏళ్లకు సంబంధజంచి అఫీషియల్ రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ కేలండర్‌ని ప్రకటించామన్నారు. పలు ప్రదేశాల్లో, అంతర్జాతీయ ఫిడే రేటింగ్ టోర్నమెంట్లు, కోచింగ్ క్యాంప్‌లు నిర్వహించేందుకు సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ఈ మేరకు సురేష్‌కు సభ్యులు అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

**కవిటి:** మండలంలోని బొరివంక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ జి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 33 కెవి లైన్ మైంటేనెన్స్ పనులు, చెట్లు కొమ్మలు తొలగించనున్న నేపథ్యంలో మాణిక్యపురం, బల్లిపుట్టుగ, కుసుంపురం, బొరివంక, బి.జి.పుట్టుగ, ఇద్దివానిపాలెం, దూగానపుట్టుగ, వరక, బెలగాం, సహలాలపుట్టుగ, గొర్లెపాడు, పంచాయతీల పరిధిలోని గ్రామాలకు, ఆర్‌డబ్ల్యూఎస్ కనెక్షన్లలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని అన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

## వైసిపి నాయకుల ప్రచారం

**ప్రజాశక్తి- టెక్కలి రూరల్**

సంక్షేమ పథకాలు సిఎం జగన్‌తోనే సాధ్యమని సర్పంచ్ గొండెలి సుజాత అన్నారు. మండలంలోని మెట్టవీధి, నెల్లూరు వీధి, బూలోకమాతవీధిల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగన్ అమలు చేసి సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. పార్టీలకతీతంగా సంక్షేమ అమలు చేశామని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు తమన్నగారి కిరణ్, ఎంపిటిసి కూన పార్వతి, పీత హేమలత, వాకాడ శ్రీధర్‌రెడ్డి, నాగళ్ల శంకరరావు, వారణాసి గోవిందరావు, చంటి పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టోపై ప్రచారం

**ప్రజాశక్తి- ఇచ్ఛాపురం**

టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీరావు అన్నారు. మండలంలోని కేదారిపురం, ముచ్చింద్ర గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్ద గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి బెందాళం అశోక్, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా టిడిపి మేనిఫోస్టోను వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కామేశ్వరరావు, రంగాల ధర్మరాజు, దక్కత శ్రీనివాస్, సూర్యనారాయణ, నరేంద్ర, పద్మనాభం, సారథి, కృష్ణమోహన్, లోహిదాసు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

# అధ్వాన రహదారితో అవస్థలు

ప్రజాశక్తి- నందిగాం

మండల కేంద్రానికి సుమారు 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉయ్యాలపేటకు పక్కా రహదారి కలగానే మిగిలిపోయింది. వరదలు వస్తే ముంపునకు గురై గ్రామానికి సరైన రోడ్డు లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. వర్షాలు ఎక్కువగా కురిసినా, వరదలొచ్చినా ముంపునకు గురవుతుంది. ఆ సమయంలో బిక్కు మక్కుమంటూ బాహ్యప్రపంచానికి దూరంగా కాలం గడుపుతున్నారు. పాలకుల హామీలే తప్ప రోడ్డు నిర్మాణానికి నోచుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. రహదారి నిర్మాణానికి శిలాఫలం ఆవిష్కరించి గ్రామస్తులతో సత్కారాలు పొందారు. తరువాత రహదారి నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలిపోతుంది. పుష్కర కాలంలో రెండుసార్లు రహదారి నిర్మాణానికి మంత్రులే శిలాఫలకాలు వేశారు. అయినా పనులు పూర్తి కాలేదు. 2012 వరదల సమయంలో గ్రామానికి వచ్చిన అప్పటి రెవెన్యూ సిబ్బందిని రహదారి నిర్మించాలని కోరుతూ గ్రామస్తులు నిర్బంధించారు. దీంతో అప్పటి కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు తుపాను నిధులతో రహదారి నిర్మాణానికి మంజూరు చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కానీ పనులు జరగక పోవడంతో గ్రామస్తులకు రహదారి కష్టాలు తప్పలేదు. 2018లో అప్పటి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోసారి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించి మెటల్లు వేశారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికలు రావడంతో ప్రభుత్వం మారిపోయింది. దీంతో పనులు ముందుకు సాగలేదు. ఐదేళ్ల తరువాత రోడ్డుపై రాళ్లు తేలిపోవడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రోజూ ఏదో ఒక చోట వాహనాలు మరమ్మతులకు గురవుతునే ఉన్నాయి. ఈ నెల 7వ తేదీ రాత్రి గ్రామ యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మించకపోతే వచ్చే ఎన్నికలు బహిష్కరిస్తామంటూ కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు.

కొవ్వొత్తులతో నిరసన చేపట్టిన గ్రామస్తులు (ఫైల్)

రాళ్లు తేలిన రహదారి

## దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి- పలాస

మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ, భారత్ ప్రభుత్వం సాంస్కృతిక, కళలు, క్రీడలు, సమాజసేవ, పాండిత్యం రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన బాలలకు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2025 అందజేయనున్నారు. అర్హులైన వారి నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐసిడి ఎస్ పిఒ డి.శార్వాణి ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని అన్ని రంగాల వారు ఉపయోగించుకోవాలన్నారు.

ప్రచారం చేస్తున్న కృష్ణచైతన్య

## కృష్ణదాస్ కుమారుడు ప్రచారం

ప్రజాశక్తి- పోలాకి

మండలంలోని గంగివలస, చెల్లాయివలస పంచాయతీల్లో వైసిపి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కుమారుడు, బిసిసెల్ జోనల్ రాష్ట్ర ఇన్‌ఛార్జి డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కృష్ణదాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ముద్దాడ బైరాగినాయుడు, ఎఎంసి ఛైర్మన్ దుంపల భాస్కరరావు, వైసిపి అధ్యక్షులు కణితి కృష్ణారావు, వైస్ ఎంపిపిలు కోట అప్పారావు, సర్పంచ్‌లు చక్రధర్, చింతు జగ్గునాయుడు పాల్గొన్నారు.

ఇవిఎంల తరలింపును పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

## స్ట్రాంగ్‌రూమ్‌కు ఇవిఎంల తరలింపు

ప్రజాశక్తి పలాస

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న గోదాముల నుంచి ఇవిఎంలను స్ట్రాంగ్‌రూమ్‌కు గురువారం తరలించారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల సమక్షంలో సాయుధ పోలీసుల వలయం మధ్య తరలించిన ప్రక్రియను ఎన్నికల అధికారి, ఆర్‌డిఒ భరత్ నాయక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. అభ్యర్థులకు ఇవిఎంలను పరిశీలించడానికి శుక్రవారం వేదిక ఏర్పాటు చేశామని అన్నారు. దీనిపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా తమకు తెలియజేయాలని అన్నారు. అంతకుముందు పోస్టల్ బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేశారు. ఇతర జిల్లాల్లోని ఉద్యోగులు మొత్తం 250 మంది ఉండగా, పోస్టల్ బ్యాలెట్ మొత్తం 3,500 ఉన్నట్లు పర్యవేక్షణ అధికారి పవిత్ర విలేకరులకు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో పోస్టల్ బ్యాలెట్లు సిద్ధం చేశామని అన్నారు.

## కొనసాగుతున్న దీక్షలు

**కవిటి:** గుర్తింపు, తమ భవిష్యత్ భరోసా కోసం బెంతు ఒరియాలు కవిటిలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 127వ రోజుకి చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాసుపత్రి చక్రవర్తి, స్వతంత్ర అభ్యర్థి జన్నెల వరప్రసాద్ గురువారం దీక్షలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. అనంతరం బెంతు ఒరియాలు మాట్లాడుతూ బెంతు ఒరయాలకు గుర్తింపు లేకపోవడంతో విద్యార్థుల ఉన్నత చదువులు, నిరుద్యోగుల ఉపాధి గాల్లోపెట్టిన దీపంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలకు కూడా దూరమవుతుందని తెలిపారు. తమకు భరోసా దక్కేవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

- సభ్యులు ఎన్నికల ప్రచారంలో
- అధికారులు ఎన్నికల విధుల్లో

ప్రజాశక్తి- రణస్థలం

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకు నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగానే జరిగింది. గురువారం రణస్థలం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పిన్నింటి రజనీ అధ్యక్షత నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలో ఉండగా, అధికారులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. ఉన్నవారితో నామమాత్రంగానే చర్చించి సమావేశాన్ని ముగించారు. గ్రామాల్లో పారిశుధ్యం, నీరు, విద్యుత్ సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి సూచించారు. వ్యవసాయశాఖ అధికారి భాస్కరరావు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సినవన్నీ అందించడం జరుగుతుందన్నారు. మండల విద్యాశాఖాధికారిణి లావణ్య మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అనంతరం పైడిభీమవరం, రణస్థలం ఎలక్ట్రికల్ ఎఇలు శ్రీనివాసరావు, శ్రీనివాసరావు సాహు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి లోవోల్టేజీ సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధిహామీ ఎపిఒ శ్రీనివాసులనాయుడు మాట్లాడుతూ గత ఏడాది, ఈ ఏడాది ఉపాధిహామీ పనుల్లో జిల్లాలో రెండుసార్లు ప్రథమ స్థానంలో నిలిచామన్నారు. సమావేశంలో ఎంపిడిఒ ఆర్.వి.రమణమూర్తి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రజని

# రవికుమార్‌కు న్యాయవాదుల మద్దతు

న్యాయవాదుల సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కూన రవికుమార్‌కు బార్ అసోసియేషన్ న్యాయవాదులు మద్దతు పలికారు. గురువారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి భాయ్ ఆధ్వర్యంలో న్యాయవాదుల ప్రత్యేక సమావేశాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదుల జీవనోపాధి కూడా కష్టతరంగా మారిందని, అలాగే స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ భవనం, కక్షిదారుల విశ్రాంతి భవనం, మరికొన్ని మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజాప్రతినిధులు సహకరించాలని న్యాయవాదులు కోరారు. పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థులకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. కార్యక్రమంలో న్యాయవాదులు హనుమంతు ప్రసాదరావు, సాధు ధనుంజయరావు, పైడి వరాహ నరసింహం, టి. అన్నంనాయుడు, గణపతిరావు, మార్కండేశ్వరరావు, వెంకట రామలక్ష్మి, జి. వెంకటరావు, బి.మోహనరావు, బి.రమణ, వి.రాజేశ్వరరావు, జి.ప్రభాకరరావు, ఎస్.ప్రసాద్, త్రినాథరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తో పేదల బతుకుల్లో వెలుగులు

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

కాంగ్రెస్ పార్టీతోనే పేదల బతుకుల్లో వెలుగులు విరజిల్లుతాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సనపల అన్నాజీరావు అన్నారు. గురువారం సరుబుజ్జిలి మండలం బప్పడాం, నక్కల పేట, సరుబుజ్జిలి గ్రామాల్లో చెరువుల వద్ద పనులు జరుగుతున్న ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి పోస్టర్లను పంపిణీ చేసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధిహామీ కూలీని రూ.400 చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వే జోన్, యువతకు ఉద్యోగాలు, స్టీల్ ప్లాంట్ పరిరక్షణ వంటి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీగా పోటీ చేస్తున్న పేడాడ పరమేశ్వరరావుకు హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లఖినేని నారాయణరావు, బొడ్డేపల్లి శ్రీనివాసరావు, సనపల వాసు దేవరావు, సునీల్ కుమార్, పప్పల అప్పారావు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న అన్నాజీరావు

పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న రవికుమార్

## టిడిపిలో 20 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని వెదుళ్లవలసకు చెందిన టిడిపి నాయకులు బత్తుల బుజ్జి, హేమ సుందరరావు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలోకి కూన రవికుమార్ సమక్షంలో గురువారం చేరారు. వైసిపి మాజీ మహిళా మండల అధ్యక్షులు బత్తుల సరిత, బాల సుధాకర్, ఉప సర్పంచ్ సాకిపల్లి లక్ష్మణరావు, పసుపురెడ్డి, వనజ కుమార్, బత్తుల అమ్మాజీ, రాళ్లపట్టి రమణమ్మ తదితరులు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రవికుమార్ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ వైసిపి విధానాలతో విసిగి పోయామని, గ్రామం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని దీంతో పార్టీని వీడినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, నూక రాజు, సనపల ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

## విజయకు ఒక్క అవకాశం ఇవ్వండి

ప్రజాశక్తి- కవిటి

వచ్చే ఎన్నికల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థి పిరియా విజయను ఆదరించి గెలిపించాలని ఎమ్మెల్సీ రామారావు, మాజీ ఎమ్మెల్యేలు నరేష్ కుమార్ అగర్వాల్, సాయిరాజ్ కోరారు. కవిటిలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఎన్నికల్లో తమని ఆదరించ కపోయినా నియోజకవర్గ అభివృద్ధికి కష్టి చేశామని, ఈసారి ఒక్క అవకాశం ఇచ్చి అక్కున చేర్చుకుంటే అందరికీ అండగా ఉంటామని అన్నారు. ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, నాయకులు పూడి నీలాచలం, పాండవ శేఖర్, బెందాళం రమణమూర్తి, పులకల శ్రీరాములు, బర్ల నాగభూషణం, బాబూరావు, దుర్యోధన, పిరియా కృష్ణారావు పాల్గొన్నారు.

## బిఎస్‌పి నాయకుల ప్రచారం

**టెక్కలి :** మండలంలోని ముఖలింగాపురం, బెండకాయల పేట, చిరుతనాపల్లి, నరహరిపురం, పాత్రపురం, నర్సింగపల్లి తదితర గ్రామాల్లో బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతాడ శ్రీనివాసరావు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తున్న పార్టీ బిఎస్‌పి మాత్రమేనన్నారు. అనంతరం ఇంటింటికీ పోస్టర్లు, బ్యాలెట్ నమూనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు నారాయణరావు, సూర్యనారాయణ, నీలకంఠం పాల్గొన్నారు.